జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 31-5-2025 పేజీలు : 6

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మే 30,(ప్రజాజ్యోతి)



జగిత్యాల పట్టణ 25వ వార్డులో 8లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం డిఈ వరుణ్ ఏఈలు శరన్ అనిల్ మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ అరుమూళ్ళ పవన్ శివనూరి రాకేష్ దుమాల రాజ్ కుమార్ ఆరిఫ్ వామన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లు ఇంకెప్పుడు?

**- ఎదురుచూపుల్లో కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు - నేతల విభేదాలతో ఏర్పడని ఇందిరమ్మ కమిటీ**

కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున నిర్మించి పేదలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి పనులు చేపడుతున్నా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు ఆ యోగం పట్టడం లేదు. గ్రామ, జిల్లా స్థాయిల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి ఆ కమిటీల పర్యవేక్షణలో లబ్ధిదారులను గ్రామ సభల్లో గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తవుతుంది. జిల్లాలోని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేసి ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి.

ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరు జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకోలేక కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల ప్రతిపాదనలను పెండింగ్‌లో పెట్టారని అంటున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికీ ఇందిరమ్మ కమిటీలనే ఏర్పాటు చేయలేదు.

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీఆర్ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సూచించినవారినే ఇందిరమ్మ కమిటీలలో నియమిస్తున్నారు. అయితే ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీలకు సభ్యుల పేర్లతో పాటు మరికొన్ని పదవుల కోసం ప్రతిపాదనలు చేస్తూ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి జాబితా పంపించారు. అలాగే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కూడా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణంలోని 60 డివిజన్లలో ఇందిరమ్మ కమిటీలలో చేర్చాల్సిన వారి పేర్లను ఇచ్చారు. వీరిద్దరూ జిల్లాకే చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సఖ్యత లేకుండా ఉండడం, వారిద్దరినీ ఆయన మరో మంత్రి శ్రీధర్‌బాబు వర్గీయులుగా గుర్తించి దూరం పెడుతున్న కారణంగా వారి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. అలాగని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీలను వేయించారా అంటే అదీ లేదు.

ప్రజాసమస్యలపై నమరశీల
పోరాటాలకు సిద్ధం కండి
రాష్ట్రంలో అప్పులభారం ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి
స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరుకైనా రెడీ
ప్రభుత్వ యంత్రాంగంపై అజమాయిషీ కరువు
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి
5



# దళిత రైతుల పట్టా భూములు అన్యాక్రాంతం చేయడంపై ఆందోళన

## రాగంపేటలో పౌరహక్కుల దినోత్సవం



**చొప్పదండి ,మే 30(ప్రజా జ్యోతి):**
ఎలాంటి క్రయ విక్రయాలు లేకున్నప్పటికీ రాగంపేటకు చెందిన పేద దళితమహిళారైతుభూమిని ఇతరుల పేరుపై నమోదు చేయడం తెలంగాణ రెవెన్యూ అధికారులకే చెల్లిందని,తక్షణం సదరు దళిత రైతు భూమి రికార్డులు సరిదిద్దాలని చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను డమాండ్ చేశారు.మండలంలోని రాగంపేట గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ అయిన కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో వివక్ష రోజురోజుకు కొత్త రూపు సంతరించుకుంటుందని ఉన్నోడికి ఒకన్యాయం లేని వాడికి మరో న్యాయం పరిపాటిగా మారిందని సమాజంలోనినిరుపేదలకుచేయూతనివ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారి యొక్క ఆస్తులను హక్కులను హరించడం కంచే చేను మేసిన చందంగా ఉందని విరుచుకుపడ్డారు. నిరుపేద దళితులకు నీరందించే కోమటికుంట ను నింపాలని దళిత ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం కు వినతి పత్రం ఇచ్చినప్పటికీ బిజెపి జిల్లా అధ్యక్షులు పర్యటించి డిమాండ్ చేసినప్పటికీ స్థానిక ఎంఎల్ఏ స్పందించడంలేదంటే ప్రభుత్వ యంత్రాంగం ఎవరికోసం పనిచేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ధనవంతులు ఉండే బజార్లలో నిత్యం నీటి సరఫరా జరుగుతుంటే దళితులు మాత్రం నీటి కోసం ఎదురు చూడడం 21వ శతాబ్దపు వింతగా మారిందని అన్నారు.సమా వేశం లో నాయకులుప్రజలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి, మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, జేరిపోతుల వెంకటయ్య, గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్, ధీకొండ ప్రభాకర్, దండే వెంకటేష్ , అజయ్, మధుకర్, కుమార్ , పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు డీకొండ ప్రభాకర్, మధుకర్, తిరుపతి, రాకేష్, శ్రీకర్,సంజయ్,చరణ్, రామిళ్ల సిద్దు తదితరులు పాల్గొన్నారు.


# మహిళా సంఘాల నాయకులకు సన్మానం

**చొప్పదండి, మే 30(ప్రజా జ్యోతి):**
లోకమాత అహల్య బాయ్ హెూల్కర్ 300 వ జయంతివారోత్సవాల సందర్భంగా శుక్రవారం చొప్పదండి రూరల్ శాఖ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించి మహిళా సంఘాల నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూమధ్యప్రదేశ్ లోని ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలోజన్మించినటువంటి రాణి అహల్యబాయ్ హెూల్కర్ హిందూ సమాజం కోసం ,హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. మహిళా సాధికారిక కోసం పనిచేసినటువంటిమొట్టమొదటి భారతీయ మహిళ రాణి అహల్యాబాయ్ హెూల్కర్ అని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో అన్నింట్లో ముందుండాలని రాణి అహల్యబాయి పోల్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు



ముందుకు సాగాలని వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి , కిట్టు గౌడ్, మాజీ ఎంపిటిసి గొల్లగట్టయ్య మధుసూదన్ రెడ్డి ఎడ్ల సురేష్ శ్రీకాంత్ పరశురాం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**వీణవంక మే 30:(ప్రజాజ్యోతి)**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమనికి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరు అయి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ చిన్నవయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రాష్ట్ర మంత్రిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే కార్యక్రమంలో ముందుండి సీఎం రేవంత్ రెడ్డి,ఏఐసీసీ పెద్దలకు నచ్చిన నాయకులు గా ఉన్న శ్రీధర్ బాబు రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని కోరారు.మంత్రిగా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలె మధుసూదన్,ఐలవేణి సదయ్య,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,బొంగోని రాజయ్య,బోదాసు కొమురయ్య,తాండ్ర లక్ష్మణ్, సోహెల్,నారాయణదాసు కార్తీక్,గూడెపు సమ్మయ్య, సమ్మయ్య తదితరులు పాలుగోన్నారు.

# అంటరానితనం నిర్మూలనకు అందరూ పాటుపడాలి

## రెవెన్యూ ఇన్స్పెక్టర్ హాలీ



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 30**
అంటరానితనం నిర్మూలన కార్యక్రమానికి అందరూ పాటుపడాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ హాలీ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ గ్రామంలో ని దళితవాడలో అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు దళితవాడలో పర్యటించి వారి సౌకర్యాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ వివిధ శాఖల సిబ్బంది దళితులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 30**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు యూత్ అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ ఎంపిటిసి మొగిలి సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు రమేష్ ఏనగంటి రవి క్రాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భజన సంఘాల సమ్మేళనంలో జ్ఞాన సరస్వతి బృందం

**చొప్పదండి, మే 30(ప్రజాజ్యోతి):**
సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నగునూరులో జరిగిన భజన సంఘాల సమ్మేళనం లో చొప్పదండి జ్ఞాన సరస్వతి భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. మహిళా సాధికారిక కోసం కృషిచేసిన లోకమాత అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన సరస్వతి భజన బృందం ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి, సభ్యులు బి. విజయలక్ష్మి, పి. రమాదేవి, జి. తిరుమల, జి .జననీ దేవి, బి. సరోజన, పి.రమాదేవి, ఎస్. రాజమణి, పి. శారద, వసంత జి. అరుణ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హెచ్ఎం ఈర్ల సమ్మయ్య

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 30**



ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన అందుతుందని ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి వృధాగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామంలో గల పాఠశాల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల గురించి ఆయన పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డుకు శంకుస్థాపన



**చొప్పదండి, మే 30(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు, గుమ్లాపూర్ చిట్యాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల పర్యవేక్షణ



**చొప్పదండి, మే 30 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిని స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పనుల నిర్మాణంలో జాప్యం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను కూడా మన ప్రజా ప్రభుత్వంలో చెల్లించామని కాబట్టి వెంటనే పనులలో వేగం పెంచాలని సూచించారు. రాబోవు రోజుల్లో చొప్పదండి మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో ముందు వరసలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కతర్‌లో ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికిన సింగిరెడ్డి నరేష్

## గల్ఫ్ బోర్డ్ అడ్వైజర్ మెంబర్.గుగ్గిళ్ల రవి గౌడ్ గల్ఫ్ జేఏసీచైర్మన్

**కోనరావుపేట: మే.30(ప్రజా జ్యోతి)**
వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.కతర్ దేశ పర్యటన నిమిత్తం వెళ్లగా ప్రవాస భారతీయులు ఎయిర్ పోర్టుకు తరలివచ్చి పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు. కతర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు దీంతో అక్కడ ఉన్నటువంటి గల్ఫ్ కార్మికులు, ప్రవాస భారతీయులు ఆయనను కలిసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.తనను కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇల్లందకుంటలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### - ఆలయంలో ప్రత్యేక పూజలు - మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్

**ఇల్లందకుంట,మే30( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద ప్రజలకు సేవలు అందించాలని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు..ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం లో వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి నేడు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసిన గొప్ప వ్యక్తి అని, మానిఫెస్టో ఛైర్మన్ గా తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబు దని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట, మే30 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడిలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రానికి,పార్టీకి ప్రజలకు మంత్రి చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలిగురి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పతకాల అనిల్, బుర్ర కుమార్ గౌడ్, మంద అశోక్,పోతుల శ్రీనివాస్, మాజీ



నాయకులు లింగారావు, పిట్టల రమేష్, సలీం, పంజాల అజయ్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్,మ్యకమల్ల అశోక్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్, అల్లం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రాంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం

### మండల విద్యాధికారి హేమలత

**జమ్మికుంట, మే30 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో శుక్రవారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్, అమెజాన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా జమ్మికుంట తహశీల్దార్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఆయాజ్ పాల్గొన్నారు.. ఈ కార్య క్రమంలో విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులలో నేర్చుకున్న అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, పైథాన్ ప్రోగాం వంటి కోడింగ్ అంశాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. జిల్లా పరిషత్ పాఠశాల వెన్నంపల్లి కి చెందిన మునిపాల' అమూల్య ప్రథమ బహమతి, జమ్మికుంట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన



ఫాతిమా ద్వితియ బహుమతి , జిల్లా పరిషత్ పాఠశాల గొడిశాలకు చెందిన అవంతిక తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు కె.రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రోగ్యాం కోఆర్డినేటర్ మహమ్మద్ ఒమర్, షేక్ హబీబ్, పి.నాగరాజు, రాజు, కో ఆర్డినేటర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పంచాదశ (15వ) వార్షికమహోత్సవ వేడుకలకు

# ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

**వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి**

**పాల్గొననున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, మే 30, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ (15వ) వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. 2010 జూన్ 17 న శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి, శ్రీ మహాలక్ష్మీ, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా , శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా మారింది. ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దేవాలయంలో జరిగే ప్రతి వేడుకకు, కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికెక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహా దుర్గా అమ్మవారు, భోగభాగ్యాలు , సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే శ్రీ మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రం గా శ్రీ మహాశక్తి దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగుబంగారంగా నిలిచారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏం మహెూత్సవం చేసిన కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు, వేలాది భవాని దీక్షాపరులకు శ్రీ మహాశక్తి దేవాలయం సెంటిమెంట్ గా మారింది. ప్రతి ఏటా దీక్షపరులతో, భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది. హైందవ పర్వదిన వేడుకలన్నీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి, శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది, దీపావళి, వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినాలన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హెూమం, చండీ హెూమ కార్యక్రమాలు ను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పణ, వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**కార్యక్రమముల వివరములు:**
ఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం. ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, జగద్గురువుల అనుగ్రహ భాషణం, అనంతరం అన్న ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఇందుర్తిలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

**మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట..**

**సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కళాకారులు..**

**కళాకారులకు సర్టిఫికెట్లు అందజేత...**




**చిగురుమామిడి మే 30 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శ్రీరామ బ్రహ్మంగారి భక్తమండలి కళాబృందం కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చిరుతల రామాయణ పట్టాభిషేకం నాటకాన్ని ప్రదర్శించారు. మూడు రోజులపాటు ప్రదర్శించిన చిరుతల రామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వ్యధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీరాముడి వేషధారణలో పులి కిషన్,దశరథుడి వేషధారణలో గట్టు లచ్చయ్య,లక్ష్మణుడి వేషధారణలో జంగ కొమురయ్య, సీతా దేవి పాత్రలో పులి అంజలి,తదితరులు తమ వేషధారణతో ఆకట్టుకున్నారు. దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలను చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులకు రాష్ట్ర అధ్యక్షులు బొల్లె కొమురయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లె కొమరయ్య,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,కళాకారులు గట్టు లచ్చయ్య,పులి కిషన్, చింతపూల కనకయ్య,జంగ కొమురయ్య,పులి అంజలి, చింతపుల ఈశ్వరయ్య,గుడికందుల రాములు,గట్టు భాస్కర్,గట్టు మొగిలి,చింతపూల రవీందర్ చింతపూల సాయిలు చింతపుల రమేష్, శంకర్,కుట్ల మొగిలి కుట్ల కొమరయ్య జంగ నరసయ్య, బుర్ర కుమారస్వామి,సంపత్, నరసయ్య తదితరులు వివిధ రకాల వేషధారణలో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.

## వైభవంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..

**భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు...**

**దశాబ్దాల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసిన గౌడ కులస్తులు..**

**చిగురుమామిడి మే 30(ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం ఉదయం నుండి అర్చకులు శ్రీరామక శ్రీనివాస్ శర్మ, మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని పునప్రతిష్టించినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్ లు తెలిపారు. జూన్ 1న పోచమ్మ బోనాలు,జూన్ 2నజోగు తిరుగుట,3న ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వారం రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని భక్తులను గౌడ సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్,పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..

**ముత్తారం మే,30 (ప్రజా జ్యోతి)**



మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు గుర్రాల రవి కూతురు సరస్వతి- సంతోష్ ల వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మరియు మండల బి ఆర్ఎస్ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్ మాజీ ఉపసర్పంచ్ బర్ల రాజాగట్టు, చిలువేరు నరేష్, రాజబాబు, దోరి సంపత్, గుర్రాల రాజయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం



**కొనరావుపేట:మే.30(ప్రజా జ్యోతి)**
రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఎంఆర్పి కన్నా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం హెచ్చరించారు. కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం, ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాలకు సంబంధించిన లైసెన్స్,సోర్స్ సర్టిఫికెట్, ఓ ఫామ్స్, సరైన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ఎరువుల దుకాణాదారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే డీలర్ షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రషీదు తీసుకోవాలని. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సందీప్ పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

**ముత్తారం మే ,30 (ప్రజా జ్యోతి)**




శుక్రవారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బియ్యని శివకుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ మైనార్టీ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**కోనరావుపేట: మే.30(ప్రజా జ్యోతి)**
మండలంలోని నిమ్మ పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ పాషా నాయకులు మానుక సత్యం ప్రభాకర్ రాజేశం రాజశేఖర్ బక్కన్న చౌదరి పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

**రాష్ట్రంలో అప్పులభారం ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరుకైనా రెడీ.**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో సన్నగిల్లిన విశ్వానం,ప్రజలకిచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలి.**

**ప్రభుత్వ యంత్రాంగంపై అజమాయిషీ కరుపు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి**




**కరీంనగర్ బ్యూరో, మే 30, (ప్రజాజ్యోతి)**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తో సిపిఐ స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రజలపక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి సీపీఐ శ్రేణులకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ నూతన జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 16 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై పరిపాలకుల అజమాయిషీ లేకుండా పోయిందన్నారు. కొంత మంది మంత్రులు,ఎమ్మెల్యేలపై ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. స్నేహపూర్వకంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అనేక మార్లు సూచనలు సైతం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రజలు బిఆర్ఎస్ వైపు చూసే పరిస్థితి ఉందని, ప్రత్యామ్నాయంగా బీజేపీ కూడా ప్రయత్నాలు చేస్తుందన్నారు. కమ్యూనిష్టులు రాజకీయ ప్రత్యామ్నాయం వైపు ఆలోచించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని,వామపక్ష , ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా సంక్షేమ పథకాలు,పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి కార్యక్రమాలు చేసే విధంగా సలహాలు,సూచనలు ఇస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నరని, సమగ్రమైన అభివృద్ధి కోసం ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కరెంటు కోతలు లేకపోగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత కరెంటు అని చెబుతూనే కోతలు మొదలయ్యాయని, విద్యుత్ శాఖపై కనీస నియంత్రణ కొరవడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారీ తనం లేదని,అవినీతి,అక్రమాలు పెరిగిపోయిందన్నారు. సీపీఐ 23వ జిల్లా మహాసభలు రెండు రోజుల క్రితం విజయవంతంగా ముగిశాయని,మహాసభలో ప్రజాస్వామ్య బద్దంగా నూతన జిల్లా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు. మహాసభలో కొన్ని తీర్మానాలు చేశామని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోనే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై జాతీయ స్థాయిలో అందోళనలకు సిద్ధం కావాలని, కరీంనగర్ నగరంలో డంప్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇండ్లు, ఇళ్లస్థలాలపై రాజకీయ జోక్యం లేకుండా నిజమైన పేదలకే ఇవ్వాలని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గత కెసిఆర్ ప్రభుత్వంలో వందల కోట్లు, ఖర్చు పెట్టి నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్రూంలు నిరుపయోగంగా ఉన్నవాటిని పేదలకు పంపిణీ చేయాలని, లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆక్రమించి పేదలకు పంచుతామని తీర్మానాలు చేశామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం, హెూం మినిస్టర్ మాత్రమే హెలికాప్టర్ వినియోగించే వారని,కానీ నేడు మంత్రులందరూ వినియోగించుకుంటూ ప్రజా ధనం వృధా చేస్తున్నారన్నారని, నిధుల కొడతా ఉన్న సమయంలో మంత్రులు ఈ విధంగా ప్రజా ధనాన్ని వృధా చేయడం ఎంతవరకు సమంజసమని వెంకటస్వామి ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలో సిపిఐ పార్టీని నిర్మాణపరంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ తో అవగాహన చేసుకొని ఎన్నికల్లో సీట్లు కేటాయించి పోటీ చేస్తే మంచిదని, లేదంటే సిపిఐ ఒంటరిగానైనా పోటీ చేసి తన బలం ఏంటో నిరూపించుకుంటుందని అన్నారు. సిపిఐ జిల్లా మహాసభలో జాతీయ, రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించి వచ్చే మూడేళ్ల లో కమ్యూనిస్టు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. నూతనంగా 39 మందితో జిల్లా కౌన్సిల్, 14 మందితో జిల్లా కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు.

**జిల్లాలో సిపిఐని బలోపేతం చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రలో నాటి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అనభేరి ప్రభాకర్ రావు, చెన్నమనేని రాజేశ్వర్ రావు,దేశిని చినమల్లయ్య, చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామిల వారసత్వాన్ని కొనసాగించే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో పార్టీ నిర్మాణాన్ని మరింత పెంచడం కోసం గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూనే జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యుల పార్టీ కార్యకర్తలు అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని తెలిపారు. జిల్లాలో కొంతమంది అధికారులు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై ప్రభుత్వ నియంత్రణలేకుండా పోయిందని అలాంటి అధికారులపై చర్యలు తీసుకునేందుకు, ప్రజల పక్షాన నిలుస్తూ పోరాటాలు నిర్వహిస్తామని, జర్నలిస్టుల సమస్యలపై కూడా తమ పార్టీ ఉద్యమిస్తుందని శ్రీనివాస్ తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి,అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి నాగెల్లి లక్ష్మారెడ్డి ,బోయిని తిరుపతి, పిట్టల నమ్మయ్య,కిన్నెర మల్లవ్వ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు. కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బ్రామండ్లపెల్లి యుగంధర్,మచ్చ రమేష్, బోనగిరి మహేందర్,బీర్ల పద్మ, కొట్టే అంజలి,నాయకులు చెంచలమురళి, మామిడిపెల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ప్రారంభోత్సవం





**కోరుట్ల మే 30 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని జగిత్యాల రోడ్ కృష్ణ మందిర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ రఘు, జగిత్యాల జిల్లా జమాతే ఉల్మ అధ్యక్షుడు ముఫ్తి మజర్ ఖస్మిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజరోద్దిన్,అక్బర్, అయాన్,అస్లాం,ముక్రం బైగ్, తిప్పిరి గంగాధర్, రియాజ్,అజర్,సుజాయిత్ అలీ,హస్సన్ తదితరులు పాల్గొన్నారు

# సూర్య ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం**

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**జగిత్యాల టౌన్, మే 30,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణం లోని చింతకుంట వద్ద కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి జగిత్యాల వారి అధ్వర్యంలో తొమ్మిదవ శుక్రవారం 2025 మే 30 చవితి పర్వదినంను పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం భక్తులు చేసారు ఈ కార్యక్రమంలో మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం రోజున ఆలయంలో అమ్మవారికి సమర్పించిన ఓడిబియ్యంని అమ్మవారి ప్రసాధంగా భక్తులకు ప్రసాద వితరణ జరుగును అని తెలిపారు ఇలా అయిన మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్ ధర్మ కర్త భారతాల రాజసాగర్ అర్చకుల చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు లత జయశ్రీ అన్నపూర్ణ భాగ్య లక్ష్మి ప్రియాంక భవాని తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేట్ ఉద్యోగాలకు జగిత్యాల ఎన్ స్ వి విద్యార్థుల ఎంపిక



**జగిత్యాల టౌన్,మే 30, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలోని స్థానిక ఎన్ స్ వి డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కామర్స్ %ఢ% మేనెజ్ మెంట్ విద్యార్థులకు బజాజ్ ఫిన్ సర్వ్ రూబికాన్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ్ గ్రూప్ ఆఫ్ హోమ్ లోన్స్ ఐ.టి. నాన్ ఐ.టి. విభాగంలో ఉద్యోగాల కోసం ఎన్ స్ వి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్విహించారు.ఈ ప్లేస్మమెంట్ డైవ్లో వివిధ విభాగాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుగ్గిల్ల శివాణి బలుసు అఖిల చెన్న శ్రీజ గజ్జి ప్రవళిక గట్టు పూజిత ఎర్రోజు తేజశ్విని నీలం మానస పొన్నం హర్షిని సిరిపురం మధుమిత సుంకె వైష్ణవి పి.దీక్షితలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు 4 నెలల పాటు ఇంటర్న్ షిప్ ట్రేనింగ్ అందిస్తు రూ? 16, 000/- వేతనం అందజేస్తారు.శిక్షణ పూర్తి అవగానే సంవత్సరానికి రూ? 5 లక్షల ప్యాకేజీ తో ఉంటుంది.గ్రామీణ ప్రాంతంలో డిగ్రీ చదువుతు కార్పోరేట్ ఉద్యోగాలకు 5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాంధిచాడానికి ముఖ్య కారణం మేము కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉద్యోగ సాధనకు కావలసిన మేళుకోలను అందిచడం ద్వార తృతీయ సంవత్సరం చదువుతునే ఉద్యోగాలు సాధించడం సాధ్యమైనది కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ తెలిపారు. ఇట్టి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ ,అకాడమిక్ డైరెక్టర్ ఎస్. నరేష్, ప్రిన్సిపల్ మునీంధర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిచారు.

## భూ సమస్యల పరిష్కారానికె రెవెన్యూ సదస్సులు

**కోనరావుపేట:మే.30(ప్రజా జ్యోతి)**



భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మి సూచించారు. జూన్ 3 నుంచి 16వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 10:30 నుండి 4:00 గంటల వరకు ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమ అర్జీలను తీసుకువస్తే స్వీకరిస్తామన్నారు. గ్రామాల్లోని రైతులు భూ సమస్యలను సదస్సులో అధికారుల దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం



**కోనరావుపేట:మే.30(ప్రజా జ్యోతి)**

మండలం లోని నాగారం గ్రామంలో పదవ తరగతిలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయుల పాత్ర కీలకమని. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దుంపటి రామ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు తీగల వెంకటేశ్వర్లు ఊరేటి మధు యువకులు వడ్డూరు లక్ష్మణ్ కీసర శివ బ్రహ్మచారి సాయికుమార్ భాస్కర్ ప్రైమరీ స్కూల్ శ్రీలత అంగన్వాడి కార్యకర్త అంజలి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

**మహిళా పోలీస్ భరోసా వారిచే అవగాహన కార్యక్రమం**




**జగిత్యాల టౌన్, మే 30,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల మహిళా పోలీస్ భరోసా బృందం వారిచే అవగాహన కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము అనుమతి తో స్థానిక జగిత్యాల పట్టణం లోని ఓల్డ్ హైస్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ లో నాలుగవ రోజున బాలల మహిళల రక్షణకు ప్రత్యేకంగా భరోసా బృందం పనిచేస్తుందని, బాలికల పట్ల గాని, మహిళల పట్ల గాని వేదింపులకు గురిచేసే అసంఘటిత చర్యల పట్లగాని ఫోక్సో చట్టం పట్ల, శిక్షల పట్ల , బాలికల ,మహిళల,అక్రమ రవాణా నివారణ పట్ల అవగాహన కల్పించి మా బృందం వారికి సంబంధిత సమాచారం అందిస్తే వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఇటువంటి సౌకర్యాన్ని వినియోగించుకొని మహిళలకు బాలలకు రక్షణ కల్పించాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ బృందము సభ్యులు సుజాత సునీత కోర్సు డైరెక్టర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

## సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకుని మృతి

మల్యాల ,మే 30, (ప్రజా జ్యోతి:



మానసిక అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తక్కలపల్లి గ్రామానికి చెందిన భేతి కృష్ణ (38) గత మూడు సంవత్సరాలుగా మానసిక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని చికిత్స పొందిన తర్వాత కూడా అతని ఆరోగ్యం నయం కాలేదని చాలా డబ్బులు ఖర్చుపెట్టిన తన సమస్య తీరలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే కారణం చేత తన జీవితంపై విరక్తి చెంది గురువారం అర్ధరాత్రి సమయంలో తన గదిలోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి అయిన బేటి సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయి ఉంది.

### మహిళా చట్టాలపై జిల్లా షీ టీం, బరోసా టీం ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు



జగిత్యాల,మే 30, (ప్రజాజ్యోతి)

మహిళల రక్షణ,వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం, భరోసా సెంటర్ యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా బరోసా కేంద్రం, షీ టీం వారు పిల్లలు, మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు. అవసరమైన పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు. నేరుగా సంప్రదించలేను వారు షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. ఉపాధ్యాయులు సమాజాన్ని మోల్డ్ చేసే ముఖ్యమైన స్థంభాలని అభివర్ణించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు, లైంగిక వేధింపుల నివారణ చట్టం ( ఫోక్సో యాక్ట్), వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు.

## బడిబాట కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

హసన్ పర్తి,మే-30(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు కృషి చేయాలని మునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం మునిపల్లి గ్రామ ముస్లిం వాడలో బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు, 2000 రూపాయల జరిమాన

### నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల,మే 30,(ప్రజాజ్యోతి)

వివరాలోనికి వెళ్తే గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తుతెలియని మహిళా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలం లో దొరికిన ఆధారాలు ఒక పర్సు అందులో గల పాన్ బ్రోకెర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభించగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న 29 సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది. తన యొక్క భర్త 14 సం, క్రితం తనని విడిచి పెట్టి పోయినాడు. 2018 అక్టోబర్ 19న రాత్రి సమయం లో మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్ష్మీపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి అయిన నక్క వంశీ పెళ్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడు అని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది. ఆమె ఇంటి ను%శీ%డి వెళ్ళేటపుడు నీలి గోధుమ రంగు టాపు నీలి రంగు ప్యాంటు, నీలి రంగు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది. ఆమె లక్ష్మీ పూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయలతో వెళ్లిపోయినదని కాలనీ వాళ్లు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని వయస్సు 24సం లక్ష్మీపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి పీర్ ల్.డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి జగిత్యాల నిందితుడు నక్క వంశీ 24వయసు కి జీవిత ఖైదీలతో పాటు 2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకొలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్, మే 30,(ప్రజాజ్యోతి)



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ పరిశ్రమలు వాణిజ్యం శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద రావు అకాల మరణం తర్వాత యువ మిత్రులు శ్రీధర్ బాబు అప్పటి రాజకీయ పరిస్థితులలో ప్రజా జీవితంలోకి రావడం తప్పనిసరిగా వారు మొట్టమొదటిసారిగా 1999 లో ఎమ్మెల్యే ఎంపిక అయినప్పటి ఇప్పటి వరకు ప్రజా జీవితంలో సుదీర్ఘంగా ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలో శాసనసభ వ్యవహారాల మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లును ప్రతిపాదించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం లో ప్రధాన పాత్ర పోషించింది శ్రీధర్ బాబు తదుపరి కాలంలో 2014 , 2018 లో శాసనసభకి ఎంపికై శాసన సభలో ప్రజా పక్షాన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ప్రజా సమస్యలను లెవనెత్తడంతో పాటుగా టీఆరెస్ పార్టీ వైఫల్యాలను ఎత్తి చూపడం 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ప్రధాన పాత్ర పోషించింది శ్రీధర్ బాబు వారు ఆనాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆలోచన పరవరంగా అనుభవాన్ని పార్టీ పరంగా ప్రజా సంక్షేమం కొరకు వినియోగింప చేయాలని బావన తోని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియామకం చేయడంతోని కాంగ్రెస్ పార్టీ రూపొందించినటువంటి మేనిఫెస్టో ప్రభావంతోనే మనం ఒక విధంగా అధికారంలోకి వచ్చాం అని చెప్పక తప్పదు.రాష్ట్రంలో అమలు కాబడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆడబిడ్డలకు ఉచిత రవాణా సౌకర్యాలు కానీ 200 యూనిట్ల వారికి ఉచిత గృహ అవసరాల విద్యుత్ 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందుబాటులోకి తీసుకువచ్చే కార్యక్రమం కానీ మహిళా సంక్షేమంతో పాటుగా రాజీవ్ యువ వికాస్ ఈ రోజు అమలు చేయబోతున్నాం ఈ పథకాలకు అంకురార్పణ చేసింది శ్రీధర్ బాబు ఆలోచన అని చెప్పక తప్పదు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబడటం జరిగిందో శ్రీధర్ బాబు పరిశ్రమ శాఖ మాద్యుడిగా ఐటీ శాఖ మాద్యుడిగా రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి కి వెన్నుదండుగా తెలంగాణ ప్రభుత్వం లో పరిశ్రమ రంగమే కానివ్వండి ఐటీ సాఫ్ట్వేర్ రంగంలో విద్య రంగంలో యువకులకు ఉపాధి కల్పన అన్నీటిలో శ్రీధర్ బాబు పాత్ర మనకు కొట్టచ్చినట్టు కనపడుతుంది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ తదితర నాయకులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ ఆధ్వర్యంలో డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన

మహబూబాబాద్ ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి)

మహబూబాబాద్ టౌన్ పరిధి లో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పట్టణ షీ టీం మహిళా ఎస్సై సునంద మరియు సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ సంయుక్తంగా ఏకశిల ఏంజెల్స్ స్కూల్ మహబూబాబాద్ నందు నిర్వహించుచున్నటువంటి గవర్నమెంట్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు.

ఈ అవగాహన కార్యక్రమం ఎస్ఐ సునంద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని సామాజిక మాధ్యమాల అయినటువంటి ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ లను ఉపయోగించుకోవాలని అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.